షాకత్‌పల్లిలో గిరిజనులతో నృత్యం చేస్తున్న పద్మాదేవేందర్‌రెడ్డి

బచ్చురాజ్‌పల్లిలోని చర్చిలో ప్రార్థనలు చేస్తున్న అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

చల్మెడలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

కాంగ్రెస్ అంటేనే కరెంట్ కష్టాలు

- బీఆర్ఎస్‌తోనే 24 గంటల కరెంట్
- ప్రతిపక్షాల మాయమాటలు నమ్మొద్దు
- రెండుసార్లు ఎమ్మెల్యే అయినా మైనంపల్లి మెదక్‌కు ఏం చేసిండు?
- మైనంపల్లి నాడు నై తెలంగాణ అన్నడు
- రైతు బీమా తరహాలో ఇంటింటికీ కేసీఆర్ బీమా
- పేదలకు సన్నబియ్యం, రూ.400లకే గ్యాస్ సిలిండర్
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

నిజాంపేట, నవంబర్ 20: ఎన్నికల వేళ బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు చెబుతున్న మాయమాటలను ప్రజలు నమ్మొద్దని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజాంపేట మండలంలోని చల్మెడ, నందిగామ, బచ్చురాజ్‌పల్లి, షాకత్‌పల్లి, తిప్పనగుల్ల, వెంకటాపూర్(కె), రజాక్‌పల్లి, ఖాసీంపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి మహిళలు, బీఆర్ఎస్ శ్రేణులు అప్యాయంగా పలకరించి, ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా బాగుపడాలని సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇస్తుంటే, మూడు గంటల కరెంటే సరిపోతుందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడడం రైతులను ఆగౌరపర్చినట్లని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు సీఎం కేసీఆర్, తామందరం నాడు జై తెలంగాణ అని అంటే మైనంపల్లి నై తెలంగాణ అన్నాడని గుర్తుచేశారు. ప్రశాంతమైన మెదక్ నియోజకవర్గంలో గొడవలు సృష్టిస్తున్నాడని విమర్శించారు. 11 ఏండ్ల పాటు గెలిచిన కాంగ్రెస్ రైతులను ఏమాత్రం పట్టించుకోలేదని, కాంగ్రెస్ అంటేనే కరెంట్ కష్టాలని, మోటర్లు, మీటర్లు కాలిపోవుడేనని అన్నారు. రైతు సంక్షేమం కోసం అమలవుతున్న రైతుబంధు పథకాన్ని ఆపేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసీకి ఫిర్యాదు చేయడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. 93 లక్షల మందికి రైతు బీమా తరహాలో ఇంటింటికీ బీమా కేసీఆర్ ధీమా పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని, తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం, రూ.400లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ అంటేనే మూడు పంటల ప్రభుత్వమని, కారు గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి ప్రజలను కోరారు.

పద్మాదేవేందర్‌రెడ్డిని అప్యాయంగా పలకరిస్తున్న చల్మెడ గ్రామ మహిళలు

బతుకమ్మ ఆడితే విమర్శించడం పద్ధతి కాదు

బతుకమ్మ ఆట అంటే తెలంగాణ సంస్కృతిలో ఒక భాగం. ఆడపడుచులంతా సరదాగా ఆడే ఆట బతుకమ్మ. ప్రచారంలో భాగంగా మా ఆడపడుచులతో బతుకమ్మ ఆడితే రోహిత్ విమర్శించడం మంచి పద్ధతి కాదని మైనంపల్లి రోహిత్‌కు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి చల్మెడ గ్రామ వేదికగా వార్నింగ్ ఇచ్చారు. రెండుసార్లు ఎమ్మెల్యే గెలిచిన హన్మంత్‌రావు మెదక్‌కు ఏం చేశారని ప్రశ్నించారు. నాలుగు దఫాలుగా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు చూశానని, ఎన్నడూ ఇలాంటి ఘటనలు జరుగలేవన్నారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ నాయకులు కక్ష్య పూరితంగా దాడులకు పాల్పడుతున్నారన్నారు. ప్రజలే వీరికి ఓటు రూపంలో తగిన గుణపాఠం చెబుతారన్నారు. ప్రచారంలో ఎంపీపీ సిద్ధిరాములు, వైస్ ఎంపీపీ అందె ఇందిరా కొండల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ విజయలక్ష్మి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు రాజు, సర్పంచులు అనూష, కవిత, ప్రీతి, నర్సవ్వ, అరుణ్‌కుమార్, గేమ్‌సింగ్, నర్సింహారెడ్డి, చంద్రవర్ధిని, అనిల్‌కుమార్, ఎంపీటీసీలు లహరి, బాల్‌రెడ్డి, సురేశ్, మండల కో-ఆప్షన్ సభ్యుడు గౌస్, కల్వకుంట, నిజాంపేట పీఏసీఎస్ చైర్మన్లు అందె కొండల్‌రెడ్డి, బాపురెడ్డి, రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ భాస్కర్‌రావు, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, మాజీ ఎంపీపీ సంపత్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు సంగుస్వామి, తిరుమల ఆలయ కమిటీ చైర్మన్ మహిపాల్, ఏఎంసీ డైరెక్టర్లు వెంకటేశం, రవి, చల్మెడ మాజీ ఎంపీటీసీ నాళం కిష్టాగౌడ్, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీనర్సింహులు, సత్యనారాయణ, సుధాకర్, సుభాశ్, నాగరాజు, పర్శాగౌడ్, రాజు, రంజిత్, లక్ష్మణ్, మహేశ్, నగేశ్, దయాకర్, ధర్మరెడ్డి, దుబ్బరాజు, శ్రీనివాస్, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలి

అభివృద్ధికి కట్టుబడిన బీఆర్ఎస్‌నే గెలిపించాలి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి
- శివ్వంపేట మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం
- గ్రామగ్రామాన ప్రచారానికి ప్రజల బ్రహ్మరథం

ఉసిరికపల్లిలో స్వాగతం పలుకుతున్న ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి

పోతులబొగుడలో మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

ఉసిరికపల్లిలో ప్రచారంలో భారీగా పాల్గొన్న గ్రామస్తులు

శివ్వంపేట, నవంబర్ 20: ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్న బీఆర్ఎస్ పార్టీనే ప్రజలు గెలిపించాలని నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డిలుఅన్నారు. సోమవారం శివ్వంపేట మండలంలోని పోతులబొగుడ, పాంబండ, శంకర్‌తండా, ధౌర్యతండా, ఉసిరికపల్లి, భీమ్లతండా, సీతారాంతండా, రత్నాపూర్, కొత్తపేట, అల్లీపూర్, రూప్లతండా, లింగోజిగూడ, పిల్లుట్ల గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులతో కలసి ముమ్మరంగా ప్రచారం చేశారు. గ్రామాల్లో మహిళలు మంగళహారతులతో, నాయకులు బ్యాండు చప్పుళ్లు, పటాకులు కాల్చుతూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పదేండ్లలో నర్సాపూర్ నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. నర్సాపూర్ పట్టణంలో బస్సు డిపో, ఫోర్‌లేన్ రోడ్డు, హల్దీ వాగు, మంజీరా నదిపై 14 చెక్‌డ్యాంలు నిర్మించారన్నారు. వీటితో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. మీ ఆడబిడ్డగా వస్తున్నానని, తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే మీ అందరికీ సేవచేస్తానన్నారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను కార్యకర్తలు, నాయకులు ప్రజల్లోకి మరింత లోతుగా తీసుకెళ్లాలని సూచించారు. నర్సాపూర్ బరిలో సీఎం కేసీఆర్ నిలిపిన సునీతాలక్ష్మారెడ్డి గెలుపునకు ప్రతిఒక్కరూ సహకరించి, భారీ మెజార్టీతో గెలుపించుకోవాలని సూచించారు. ప్రచారంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీటీసీ పబ్బ మహేశ్ గుప్తా, వైస్ ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మన్సూర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, బీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం, సీనియర్ నాయకులు పిట్ల సత్యనారాయణ, తూము కృష్ణారావు, వాకిటి హనుమంతరెడ్డి, గూడూరు యాదగౌడ్, మర్రి మహేందర్‌రెడ్డి, రాజశేఖర్‌గౌడ్, స్వాతి విష్ణువర్ధన్‌రెడ్డి, స్వామి, గంగాధర్, సర్పంచ్‌లు ఎడ్ల హరికిషన్‌రావు, శివులు, బాబురావు, సోని రవినాయక్, శ్రీనివాస్‌గౌడ్, చంద్రకళ, రమాకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీలు మర్రి సత్తిరెడ్డి, సంధ్య చత్రునాయక్, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

నువ్వే గెలుస్తావు తల్లి: మన్నె నర్సింలు

ఈ ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గంలో నువ్వే గెలుస్తావు తల్లి అని తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డిని ఆశీర్వదించారు. ప్రచారంలో భాగంగా మండలంలోని పాంబండ గ్రామానికి చెందిన తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు మన్నె నర్సింలు ఇంటికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలసి వెళ్లి పరామర్శించారు. ఉద్యమ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజలకు సేవలందిస్తున్న మదన్‌రెడ్డి, ప్రస్తుత అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ఇద్దరూ తన ఇంటికి రావడం సంతోషంగా ఉందన్నారు. నిండు మనసుతో దీవిస్తున్నానని, సునీతారెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తుందని, మళ్లీ కేసీఆర్ సర్కారే వస్తుందన్నారు.